మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 22-12-2025 | సంపుటి : 14 | సంచిక :196 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 22-12-2025 | Volume :14 | Issue:196 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



## బోమ్మక్ శంకరయ్య కన్వేన్షన్ హాల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...

### ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**నమస్తే హైదరాబాద్ (బోడుప్పల్)** :బోమ్మక్ శంకరయ్య కన్వేన్షన్ హాల్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయన నివాసంలో బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పోరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బోమ్మక్ విశ్వనాథ్,మాజీ కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్, బోమ్మక్ నర్సింగ్ రావు తనయుడు బోమ్మక్ చరణ్,మేనేజర్ బుంగ కుమార్ లతో కలిసి

ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ లో మాజీ వార్డు సభ్యులు, టీడీపీ పార్టీ అధ్యక్షులుగా బోమ్మక్ నర్సింగ్ రావు గారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి లో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్ ,పడతం లోకేష్ ,జానీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో వహించవలసిన జాగ్రత్తలను తెలియజేసిన ధర్మసాగర్ మండలం ఇన్స్పెక్టర్ కె శ్రీధర్ రావు



**ధర్మసాగర్ డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్** ధర్మసాగర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా కార్యక్రమాలను ప్రజలు మరియు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ప్రమాణ స్వీకార కార్యక్రమాలు మరియు వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్డుపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని తెలియపరచినది. ఈ సందర్భంగా పోలీసువారి నిబంధనలు అతిక్రమించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు కావున గ్రామ ప్రజలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలు విజయవంతంగా నిర్వహించుకోవాలని ధర్మసాగర్ మండల ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు తెలిపారు

## వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఘట్కేసర్ పోలీసులు



**ఘట్కేసర్ డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జోన్, ఘట్కేసర్ సర్కిల్ లో ఎస్ హెచ్ ఓ బాలస్వామి ఆదేశానుసారం ఘట్కేసర్ లో వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది. ఎస్సై శేఖర్ మాట్లాడుతూ టూ వీలర్ మై ఫోర్ వీలర్ నడుపు వారు అన్నివేళలా తమ బండి పేపర్లు తమ వద్ద ఉంచుకోవాలని, తమ బండి లను వేరే వారికి ఇవ్వకుండా ఉండాలని, టు వీలర్ నడుపు వారు కంపల్సరిగా హెల్మెట్ ధరించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య

సిరిసిల్ల, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ పథకం రద్దుచేసి గాంధీ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య.. ఊరులో ఉన్న గాంధీ విగ్రహాలు, నోట్లపై ఉన్న గాంధీ బొమ్మను తొలగించగలరా అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం రద్దుచేసి, మహాత్మా గాంధీ పేరును తొలగించి అవమానపరిచినందుకు కాంగ్రెస్ నాయకుల నిరసనలు వెలువెత్తాయి.. కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ ఉపాధిహామీ పథకం నుంచి మోదీ, అమిత్ షాలు మహాత్మా గాంధీ పేరును తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. గాంధీ పేరును తొలగించడం పట్ల మేధావులు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలో పేర్లే కాకుండా మహాత్మాగాంధీ పేరును కూడా తొలగించే కుట్ర కేంద్రం చేస్తోందని, పెద ప్రజలకు ఉపయోగపడే పథకాలను నీరుగార్చే ప్రయత్నం బీజేపీ చేస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాల్గొన లేదని అన్నారు. గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతంత్ర్యం

4లో

## స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం కార్యక్రమం అభినందనీయం బోయపల్లి కొండల్ రెడ్డి

**పోచారం డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి అన్నోజిగూడలోని మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వ్యక్తిగత కార్యలయంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య ఆదివారం భారత రాజ్యాంగం పుస్తకం ను బహుకరించారు. కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మార్పు దిశగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండాలని, స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం చేపట్టడం మంచి పరిణామం మని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగం పై ప్రజలలో విస్తృత మైన అవగాహన కల్పించే విధంగా యువజన సంఘాలు భాగస్వామ్యం కావాలని కోరారు. రాజ్యాంగం పుస్తకం అందుకున్న వారు మరి కొంత మందికి బహుకరించే విధంగా, ఇలా గొలుసు కట్టుగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండే విధంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. మాజీ ఛైర్మన్ కొండల్ రెడ్డి తన చేతుల మీదుగా పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, విక్రమ్, అంజత్ అనే యువజన సంఘం నాయకులకు మిని భారత రాజ్యాంగం బహుకరించారు.



అనంతరం అన్నోజిగూడ సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు లంబ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్ 1వ బహుమతిని గెలుచుకుంది బి ఆశ్రిత రెడ్డి




**కాజిపేట్ డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్** తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్, సోమిడి, కాజీపేటలో 8వ తరగతి చదువుతోంది. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కోసం. ఆమె గైడ్ టీచర్ జగదీశ్వర్ మార్గదర్శకత్వంలో " కాలుష్య నియంత్రణతో ఆటోమేటిక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ " పేరుతో తన ప్రాజెక్ట్‌ను ప్రదర్శించింది. ఈ ప్రాజెక్ట్ శత్రు దేశాల నుండి వచ్చే క్షిపణులు మరియు డ్రోన్‌లను పేల్చివేయడానికి మరియు క్షిపణి దాడి గురించి పౌరులను హెచ్చరించడానికి ఆటోమేటిక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ మన ఇండియన్ ఆర్మీ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రేరణ పొందింది. ఈ సందర్భంగా శ్రీ తాళ్ల మల్లేశం, ఛైర్మన్, తాళ్ల పద్మావతి సంస్థలు, 8వ తరగతికి చెందిన ఆశ్రిత రెడ్డిని 7వ గ్రేడ్‌లో బహుమతిని గెలుచుకున్నందుకు మరియు ఆశ్రిత 7వ గ్రేడ్‌కు అభినందనలు తెలిపారు. సైన్స్ ఫెయిర్. ఉపాధ్యాయుల ప్రయత్నాలకు ఆయన కూడా అభినందనలు తెలిపారు. పాఠశాల ఎల్లప్పుడూ గ్లోబల్ అకాడెమిక్ ప్రమాణాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తుందని మరియు అన్ని రౌండ్ విద్యార్థుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తుంది అని అతను పునరుద్ఘాటించాడు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, కోఆర్డినేటర్లు జగదీశ్వర్, సౌమ్య, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి, శ్రవణ్ కుమార్, ఇతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉప్పల్ భగాయత్ లో వైన్ షాపు తొలగించాలని మహాధర్నా.. వైన్ షాప్ వద్ద ఉద్రిక్తత...

### -రోడ్డెక్కిన కాలనీ మహిళలు, సంఘీభావం తెలిపిన ఐద్వా మహిళా సంఘం ప్రతినిధులు






**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేసిన బాలాజీ వైన్ షాపును తొలగించాలని కోరుతూ వైన్ షాపు వద్ద రోడ్డెక్కిన మహిళలు మహా ధర్నా చేపట్టారు. కాలనీ మహిళలకు మద్దతుగా మహిళా సంఘాలు, కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, తెలంగాణ జాగృతి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సంఘటనా స్థలానికి భారీగా చేరుకున్న పోలీసులు..

ప్రశాంతంగా ఉంటుందని ఉప్పల్ భగాయత్ లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వైన్ షాప్ తో ప్రశాంత కరువైందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.ఉప్పల్ భగాయత్ లో 500 సంవత్సరాల చరిత్ర గల కాలభైరవ స్వామి ఉన్న ఆలయానికి సమీపంలో బాలాజీ వైన్ షాప్ ఏర్పాటును మహిళలు తీవ్రంగా ఖండిస్తున్నారు.భారీగా మహిళలు వైన్ షాప్ ను ముట్టడించారు. ఈ సందర్భంలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొన్నాయి.భద్రత నడుమ పోలీసులు వైన్ షాప్ ను తాత్కాలికంగా మూయించారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా వైన్ షాప్ పెట్టొద్దంటూ కాలనీ వాసులము తెలుపుతున్న అధికారులు, నాయకులు ఎవరు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు.ఈ వైన్ షాప్ వెనుక ఎవరు ఉన్న ఊరుకోను, అవసరమైతే నిరవహిక దీక్ష లు చేపడుతారు.ఇంట్లో నుండి పిల్లలు బయటకు రావాలంటే బయపడుతున్నారు. వైన్ షాప్ వద్ద మద్యం కొని కాలనీలలో త్రాగి భయాందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

తక్షణమే వైన్ షాపును ఇక్కడి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా చేసిన మహిళలు ధర్నా వివరింపగానే యధావిధిగా వైన్ షాప్ తెరిచి విక్రయాలు కొనసాగించారు.

## స్ఫూర్తి కుటుంబం (తెలంగాణా) ట్రస్ట్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్యశిబిరం

**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఆధ్యాత్మిక విశ్వగురువు, ది సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి ఆశీస్సులతో ఏర్పడిన స్ఫూర్తి కుటుంబం (తెలంగాణ) ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ 4వ వార్షోత్సవం సందర్భంగా "వైద్యస్ఫూర్తి" పేరుతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆళ్ళ రాజేష్ మ తెలిపారు. రామాంతపూర్‌లోని రాంశంకర్ నగర్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ శాఖల వైద్య నిపుణలు హెల్త్ క్యాంప్ లో పాల్గొని ఉదయం 9.30 గంటలనుంచి 12.30 గంటల వరకు ఉచిత వైద్య సేవలు అందించారు. హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ అడిషనల్ కలెక్టర్ జిమ ముకుంద రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్యస్ఫూర్తి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఆరోగ్యపరంగా మనందరం పడిన ఇబ్బందులను గుర్తుంచుకొని..ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆసన, ప్రాణాయామం , ధ్యానం నేర్చుకుంటే ఆరోగ్యపరంగా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని గురువు నొక్కి చెప్పేవారని అన్నారు. మెడికల్ క్యాంపులు, సమాజ సేవా కార్యక్రమాలు, యోగ శిక్షణ అందిస్తూ లక్షలాదిమంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన గురువులు అని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య సమస్యలకు డా. జి. సురేందర్ రెడ్డి, స్త్రీల ఆరోగ్య సమస్యలకు డా. నాగేశ్వరిరావు, పిల్లల ఆరోగ్య సమస్యలకు డా. భగీరథ %఑% డా. నరేందర్ రెడ్డి, చర్మవ్యాధి సమస్యలకు డా. ఎమ్ మేఘన, డా. పి. విమల %఑% డా. వి. సాయిసంతోష్, ఊపిరితిత్తులకు డా. ఎమ్. రాంశంకర్



ఎముకలు, తదితర డాక్టర్లు పాల్గొని వారి అమూల్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించారు. బీపీ, షుగర్, కంటి, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేశారు. వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు రోగ నివారణకు, ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. గురువు దివ్య ఆశీస్సులతో శరీర రోగ నివారణ శక్తిని పెంపొందించుకోవటానికి, మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందటానికి గురుదేవుల ప్రసాదిత ఆసన,ప్రాణాయామ, ధ్యాన ఆవశ్యకతను , విధానాన్ని తెలియజేశారు.

మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 22-12-2025 | సంపుటి : 14 | సంచిక :196 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 22-12-2025 | Volume :14 | Issue:196 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




# దమ్ముంటే రా తేల్చుకుందాం



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీటుగా బదులిచ్చారు. పదేళ్ల పాలనలో తెలంగాణను రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కేసీఆర్ ఒక "ఆర్థిక ఉగ్రవాది" అని రేవంత్ మండిపడ్డారు. కలుగులో దాక్కున్న ఎలుకలా ఇన్నాళ్లూ మౌనంగా ఉండి.. ఇప్పుడు బయటకు వచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే జనవరి 2న జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావాలని.. తెలంగాణకు ఎవరు మేలు చేశారో అక్కడే తేల్చుకుందామని సవాల్ విసిరారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కేసీఆర్ తీరు మారలేదని.. కమీషన్ల కోసమే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

తెలంగాణ రాజకీయాలు మరోసారి రణరంగంగా మారాయి. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో ఘాటుగా బదులిచ్చారు. కేసీఆర్ మారుతారని ఆశించానని.. కానీ ఆయన భాషలో గానీ, అబద్ధాలు చెప్పే అలవాటులో గానీ ఎలాంటి మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. కలుగులో దాక్కున్న ఎలుక బయటకు వచ్చినట్లుగా.. ఇప్పుడు కేసీఆర్ బయటకు వచ్చి అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

కేసీఆర్ కేవలం ప్రెస్ మీట్‌లకే పరిమితం కాకుండా.. ప్రజల పక్షాన నిలబడాలంటే సభకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 'వచ్చే జనవరి 2వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం. దమ్ముంటే కేసీఆర్ సభకు రావాలి. తెలంగాణకు ఎవరు మేలు చేశారు, ఎవరు అన్యాయం చేశారో అక్కడే తేల్చుకుందాం' అని రేవంత్ స్పష్టం చేశారు.

కేసీఆర్ తన కుటుంబ ప్రయోజనాల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారని.. ఇప్పుడు అధికారంలో లేకపోయేసరికి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ అస్తవ్యస్తం చేశారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని.. ఆయన ఒక "ఆర్థిక ఉగ్రవాది" అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రానికి నాలుగు వైపుల నుండి ఆదాయం వచ్చే మార్గాలు ఉన్నా.. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనాలను పెంచి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు వాత పెట్టారని.. అందుకే ఇప్పుడు వచ్చి మాట్లాడుతున్నారన్నారు. గజ్వేల్‌లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం కేసీఆర్ పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను రేవంత్ కొట్టిపారేశారు. ఉద్యమ సమయంలో పాలమూరు ప్రజలను కేసీఆర్ మోసం చేశారని.. కేవలం ఓట్ల కోసమే సెంటిమెంట్‌ను వాడుకున్నారని విమర్శించారు. చంద్రబాబుతో లాలూచీ పడి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే పెండింగ్ ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తున్నామని.. ప్రజల ఆస్తుల విలువలు తగ్గలేదు సదా పెరుగుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## వీబీ-జీ రామ్ జీ బిల్లుకు

# రాష్ట్రపతి ఆమోదం



**డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంస్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు-2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు. 'వీబీ-జీ రామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి కల్పించే కనీస పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు.'వీబీ-జీ రామ్ జీ' చట్టం కింద గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం అవసరం లేని పనులకు ముందుకువచ్చే ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల ఉపాధి కల్పన హామీ ఉంటుంది. ఈ చట్టంలో నిధుల కేటాయింపు విధానంలో ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీల వేతనాల భారాన్ని పూర్తిగా కేంద్రమే భరించేది. కానీ కొత్త చట్టం ప్రకారం ఇది కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో నడిచే పథకంగా మారింది. సాధారణ రాష్ట్రాల్లో కేంద్రం 60 శాతం నిధులు భరిస్తే, రాష్ట్రాలు 40 శాతం వాటా భరించాల్సి ఉంటుంది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు ఇది 90:10 నిష్పత్తిలో ఉండగా, కేంద్ర పాలిత

4లో

## మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో

# బీజేపీ ప్రభంజనం



ముంబై: మహారాష్ట్ర లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి , విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288

4లో

## మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ కౌంటర్



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరేనని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇరిగేషన్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు 90శాతం అబద్ధమని అన్నారు. కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయ అన్నారని.. అది కూలిపోయిందని చెప్పుకొచ్చారు.

4లో



## హామీలపై చర్చకు సిద్ధమా..

**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇటీవల ఓ లేఖ రాశారు. ఈ విషయంపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో జగ్గారెడ్డి సూటి ప్రశ్నలు సంధించా రు. తన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. సోనియాకి లేఖ రాసిన కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీలపై ప్రధానికి ఎందుకు లేఖ రాయలేదు..? అని ప్రశ్నించారు.

4లో

# 'నేనే వస్తా'..

## రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్..



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** చాలా కాలం తరువాత మీడియా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క అంటూ కాంగ్రెస్ సర్కార్‌కి తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ సర్కార్‌పై డైరెక్ట్ వార్ ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయని.. తాము చూస్తూ ఊరుకోబోమన్నారు. రెండేళ్లు ఆగామని.. ఇకపై ప్రభుత్వాన్ని అడుగడునా నిలదీస్తామన్నారు. బహిరంగ సభలు పెడతామని.. జనంలోకి తానే నేరుగా వస్తానని ప్రకటించారు. ఇకపై రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని కేసీఆర్ ప్రకటించారు. ఇంట్లోకి వచ్చి దోచుకుపోతామంటే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు.ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందాలే తప్ప.. వేరే ధ్యాసే లేదని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. సర్కార్ విధానాలను ఎక్కడికక్కడ నిలదీస్తామని.. అన్యాయాలపై ప్రశ్నిస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కొనే దిక్కు లేదు.. యూరియా ఇచ్చే సిస్టమ్ లేదని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగమాగం చేస్తుందన్నారు. వీరి పాలనా విధానాలు గమనిస్తుంటే.. అసలు తెలంగాణలో ప్రభుత్వం ఉందా? నిద్రపోతుందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఎంతసేపు భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా? అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగడతామని, ఉద్యమాలు చేపడతామన్నారు. భారీ బహిరంగ సభలు పెడతామని.. తాను ఆ సభకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటుందని.. అందుకే తాము ముందడుగు వేస్తామన్నారు.

'ఇవాళ్టి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క.. ఎక్కడికక్కడ

4లో

## స్థానిక నాయకులే బాధ్యులు..



**కలబురగి: డిసెంబర్ 21 (నమస్తే హైద రాబాద్) :** కర్ణాటకలో నాయకత్వం మార్పు అంశంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై స్థానిక స్థాయిలోనే సమస్య ఉందని, పార్టీ అధిష్ఠానం ఎలాంటి గందరగోళం సృష్టించలేదని తెలిపారు. కలబురగిలో మీడియాతో ఆదివారంనాడు ఖర్గే మాట్లాడుతూ, హైకమాండ్ ఎలాంటి గందరగోళం సృష్టించలేదని స్పష్టం చేశారు. సమస్య స్థానిక స్థాయిలోనే ఉందని, అలాంటప్పుడు అధిష్ఠానంపై ఎలా నిందవేస్తారని ప్రశ్నించారు. అంతర్గత సమస్యలకు అధిష్ఠానంపై నిందలు వేయకుండా స్థానిక నాయకులే బాధ్యత వహించాలని

4లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) ::** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జిషీట్‌కు సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ సజ్జనార్

# నన్ను తిట్టడం..

## అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతల తో కేసీఆర్

4లో

# ‘నేనే వస్తా’.. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్..

నిలదీస్తా.. తోలు తీస్తాం. మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉంది. మేం ఉద్యమించక తప్పదు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం ఉంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వం. జలదోపిడీ విషయంలో పోరాటాలు చేస్తాం. రాష్ట్ర హక్కును రక్షించుకోవడానికి ఫైట్ చేస్తాం. కళ్ల ముందు ఇదంతా జరుగుతుంటే మౌనంగా ఉండాలి, ఇష్టానుసారం మాట్లాడుతామంటే కుదరదు. ఇక నుంచి ప్రత్యక్ష పోరాటం చేస్తాం’ అని కేసీఆర్ రాజకీయ యుద్ధం ప్రకటించారు.

# రాష్ట్రపతి ఆమోదంతో అమల్లోకి వీబీ-జీ రామ్ జీ బిల్లు

ప్రాంతాల్లో 100 శాతం నిధులను కేంద్రమే సమకూరుస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత లేకుండా ఉండేందుకు, నాట్లు, కోతల సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల వరకు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటును కూడా కల్పించారు. ఈ బిల్లును పార్లమెంటులో డిసెంబర్ 18న విపక్షాల నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఇది ఒక నిరంకుశ చట్టం అని, గ్రామీణ పేదలకు అండగా నిలిచిన యూపీఏ హయాంలోని పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపి, ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కూడా ఈ చట్టం పేదల హక్కులను కాలరాస్తుందని, అధికారాలను కేంద్రీకృతం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మార్పులను సమర్థించారు. ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యాలకు అనుగుణంగా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, పారదర్శకత పెంచేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, జియో-ట్యాగింగ్ వంటి సాంకేతికతతో పర్యవేక్షణ కట్టుదిట్టం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొంది.

# మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం

స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది. మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకుటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది. కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# అంతర్గత వివాదాలకు స్థానిక నాయకులే బాధ్యులు.. తేల్చేసిన ఖర్గే

అన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయాన్ని ఏ ఒక్కరో ఆపాదించుకోవడం సరికాదని కూడా ఖర్గే వ్యాఖ్యానించారు.’పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఒక్కరి కృషి వల్ల ఏదీ కాదు. పార్టీ కార్యకర్తల వల్లే పార్టీ నిర్మాణం జరిగింది. కార్యకర్తలు పార్టీకి అండగా నిలిచారు. నాయకులు వ్యక్తిగత గొప్పలు చెప్పుకోకుండా కార్యకర్తల సమష్టి కృషిని గుర్తించాలి’ అని ఖర్గే అన్నారు.

అధిష్టానాన్ని కలుసుకునేందుకు డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్తున్నారా అని అడిగినప్పుడు దానిపై తనకు ఎలాంటి సమాచారం లేదని ఖర్గే సమాధానమిచ్చారు. ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసే విషయంలో అధిష్టానం మద్దతు తనకే ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల అసెంబ్లీలో ధీమా వ్యక్తం చేసిన నేపథ్యంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# నన్ను తిట్టడం.. అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో గులాబీ బాస్ మాట్లాడారు. తనను తిట్టడం.. అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎద్దేవా చేశారు. తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానమా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పంచాయతీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పుకొచ్చారు. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలైతే మన సత్తా తెలిసేదని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని తెలిపారు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని కేసీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి ఒక్క కొత్త పాలసీ కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఉన్న పథకాలను కూడా ఆపేశారని ధ్వజమెత్తారు. తాము తీసుకువచ్చిన పాలసీ రియల్ ఎస్టేట్ కోసమేనని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని అన్నారు. ఒకప్పుడు యురియా ఇంటికి, చేను దగ్గరకు వచ్చేదని వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో ఉండే పరిస్థితి వచ్చిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

తీసుకురావడం జరిగిందని, మంద బలం, అధికార బలం ఉందని గాంధీ పేరును తీసివేస్తున్నారని, కానీ మోదీ, అమిత్ షాలకు దమ్ముంటే గ్రామాల్లో ఉన్న గాంధీ విగ్రహాలను టచ్ చేయగలరా, దమ్ముంటే గ్రామాల్లోని గాంధీ విగ్రహాలను టచ్ చేసి చూడండన్నారు. దేశంలోని నోట్‌పై ఉన్న గాంధీబొమ్మను తొలగించే సాహసం చేయగలరా అని ప్రశ్నించారు. అసలు స్వాతంత్ర్యం ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని బీజేపీ పార్టీ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను విస్మరి స్తోందని అన్నారు. బీజేపీ పది సంవత్సరాల పరిపాలనలో పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకం తెలేదన్నారు. బీజేపీ దేశంలో ప్రజలను మతాల, ప్రాంతాల వారీగా విభజించి

# ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరే.. మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ కౌంటర్

రూ.1. 80వేల కోట్లతో కట్టిన ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం.. కేసీఆరేనని ఫైర్ అయ్యారు. ప్రజల భవిష్యత్తును ఆయన తాకట్టు పెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం తీరును డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుపట్టారని ప్రస్తావించారు. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇరిగేషన్ గురించి కేసీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

రూ.38,500 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నల వర్షం కురిపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా పెంచారని ఆరోపించారు. రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. రూ.లక్షల కోట్ల అప్పుతెచ్చి కూడా ప్రాజెక్టు పూర్తి చేయలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న పెండింగ్ ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? అని ప్రశ్నించారు. , డిండి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలు అడుగుతున్నారని.. కేసీఆర్ వెంటనే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చామని తేల్చిచెప్పారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కృష్ణా జలాల కోసం గట్టిగా ట్రైబ్యునల్‌లో పోరాడుతున్నామని పేర్కొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.7 వేల కోట్లు ఖర్చు పెట్టామని వివరించారు. ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీల కంటే తక్కువ అడగ లేదని అన్నారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు రద్దు చేసి రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పుల వల్లే ఇరిగేషన్ వ్యవస్థ నాశనమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమత్తారు.

# హామీలపై చర్చకు సిద్ధమా.. కిషన్‌రెడ్డికి జగ్గారెడ్డి స్ట్రాంగ్ ఛాలెంజ్

మోదీని ప్రశ్నించలేని కిషన్‌రెడ్డి లేఖకు వాల్యూ లేదని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు జగ్గారెడ్డి.

బీజేపీకి అవకాశమిస్తే విదేశాల్లో ఉన్న నల్లధనం తెస్తామని మోదీ అన్నారని ప్రస్తావించారు. దేశంలో ఉన్న పేదలకు ఒక్కొక్కరికీ రూ. 15 లక్షలు ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారని .. 11 ఏళ్లు అయినా ఆయన ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీలో మోదీ జీరో అని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని విమర్శించారు జగ్గారెడ్డి.

కాంగ్రెస్ ఏం చేసిందో తాను చెబుతానని అన్నారు. సోనియా గాంధీ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు రూ.2500 ఇస్తామన్న హామీ త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. రైతు భరోసాలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. వరి పంటకు రూ.500లు బోనస్ ఇస్తున్నామని.. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇచ్చే పథకం ప్రాసెస్‌లో ఉందని చెప్పుకొచ్చారు జగ్గారెడ్డి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

ఆదేశించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సిట్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈ నేపథ్యంలో అందరూ జవాబుదారితనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.మరో వైపు ఈ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావును గత 10 రోజులుగా కస్టోడియల్ విచారణలో ఉన్నారు. ఈ విచారణలో ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సిట్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. తొలుత చార్జ్‌షీట్ వేసి.. అనంతరం కేసుతో సంబంధమున్న వారందరిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ నాయకులతో పాటు ఉన్నతాధికారులను సైతం విచారించేందుకు సిట్ తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ కేసులో నిందితుడు ప్రభాకర్ రావును సిట్ చీఫ్ ప్రభాకర్ రావు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు మాత్రమే విచారించారు. కమిషనర్ స్థాయిలో అధికారి.. నిందితుడిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# క్రిస్మస్ పండుగ నీ ఘనంగా జరుపుకోవాలీ..




**కాజీపేట డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్** ప్రపంచం మొత్తం జరుపుకునే క్రిస్మస్ వేడుకలను ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని దళిత క్రైస్తవ ఐక్య వేదిక హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కొడవటి రవి అన్నారు, క్రిస్మస్ సందర్భంగా ఆదివారం ఆయన కడిపికొండ గ్రామస్తులతో కలిసి రివైవల్ క్రిస్టియన్ సెంటర్ రెవరెండ్ ఫాదర్ కొరియన్, ఫాదర్ జస్సాన్ కొరియన్ లను కొడవటి రవి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ వైభవంగా జరుపుకోవాలని, క్రీస్తు జననం శాంతికి నిదర్శనమని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారపు శివాజీ, బస్కే రవి, దర్శనాల సురేష్, జిడి హరీష్, బస్కే ప్రదీప్, బస్కే నరేందర్, శివ్వి బాబు, రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు..


# త్వరలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం: నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**ఉప్పల్ డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** హనుమాన్ నగర్ లో చాలా రోజుల నుండి భూగర్భ డ్రైనేజీ సమస్యల తో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ కు పలుమార్లు బస్తీవాసులు విన్నవించడంతో ఏప్రిల్ మాసంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ద్వారా మంజూరు చేయించడం జరిగింది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని పైపులు తెప్పించే వరకు చాలా సమయం పట్టింది కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు ప్రారంభించేందుకు పైపులు తెప్పించడం జరిగింది. విలేజి నిర్మాణ పనుల కొరకు 25 లక్షలు మంజూరు చేయించి నందుకు కార్పొరేటర్ కు బస్తీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడమైనది.రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది అలాగే తొందరలోనే డ్రైనేజీ నిర్మాణము పూర్తి కాగానే సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సుజాత, రవి, మనోజ్, మల్లేష్, సుమిత్ర, నీలమ్మ, విజయ, దిలీప్ నజీర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ నరసింహనగర్ కాలనీ లో విక్రమాదిత్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కటాక్షం అందరి మీద వుండాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కప్పర సాయి గౌడ్, ఎస్ వి. కిట్టు, టిల్లు ముదిరాజ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,జానీ చారి, లడ్డు, ఫిరోజ్ ఖాన్, ప్రభు, హరీష్, వినీష్ యాదవ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలిస్తుందని అన్నారు. బీజేపీ వెంటనే ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాలని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభంజనం ఉంటుందని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి గాంధీ పేరు పెడుతుందని అన్నారు. రెండేళ్లుగా ఫామ్ హౌస్ నుంచి బయటకు రాని కేసీఆర్ కేవలం మునిగిపోతున్న బీఆర్ఎస్ పార్టీ కోసమే బయటకు వచ్చారని, ప్రజల కోసం మాత్రం

కాదని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అన్నారు. మూడు రోజుల క్రితం బీఆర్ఎస్ ఎంపీలు మోదీని కలిస్తే కేసీఆర్ ఆరోగ్యం ఎలా ఉందని, వారి ఆరోగ్యం కాపాడుకొమ్మని కేసీఆర్‌కు ఒక చీటీ పంపారని అన్నారు. మోదీ కేసీఆర్ ఆరోగ్యపై ఆరా తీయడం దేనికి సంకేతమని, బీజేపీ, బీఆర్ ఎస్ చీకటి దోస్తానా బయట పడిందన్నారు. ఇంకా ఎంత కాలం చీకటి దోస్తానా చేస్తారని అన్నారు.

# 1 కోటి 79 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

## చిల్కానగర్ డివిజన్ కి నిధుల వరద : ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్





**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు బస్తీల్లో రూ.1 కోటి 79 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.సాయిరాం నగర్ బ్యాంక్ కాలనీలో 96 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి,బీరప్ప గడ్డ లోనీ సౌత్ ప్రశాంత్ నగర్ మరియు బొమ్మల బస్తి లో 10.50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు కు,బీరప్పగడ్డ అక్రమ్ ఇంటి ఎదురుగా 19.50 లక్షల వ్యయంతో %ఎ% రోడ్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కు, కుమ్మరి కుంట లో 24.00 లక్షల వ్యయంతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు,చిల్కానగర్ శివాలయం పక్కన వీధిలో 29.00 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రాంతాలవారీగా అందరికీ సమన్యాయం చేస్తూ చిల్కానగర్ డివిజన్లో నిధుల తీసుకు వస్తున్నామని, చిల్కానగర్ అంటేనే అభివృద్ధి అంటేనే చిలుకానగర్ అనే విధంగా చిల్కానగర్ డివిజన్ ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఇప్పటికీ సుమారు 110 కోట్ల రూపాయలతో చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఎల్ఓసి అందజేసిన బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్, డిసెంబర్ 21( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ సాయిరాం కాలనీకి చెందిన భాగ్యమ్మ కి తీవ్ర అనారోగ్య సమస్య తో ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డిను కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎల్ఓసిని మంజూరు చేయించారు.
ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ 2 లక్షలు ఎల్ ఓ సి ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జెట్టా కిషోర్ కుమార్, కడిగే శేఖర్, ఏమండ్ల రాంరెడ్డి, బందారం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని ఘనంగా ఆవిష్కరించిన మలబార్ గోల్డ్



**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** విభిన్నమైన భారతదేశ వివాహ వారసత్వాన్ని వేడుక చేసుకుంటూ, 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హబ్సిగూడ షోరూం ఘనంగా ఆవిష్కరించారు. భారత దేశంలోని ప్రతి వధువు, తన భావోద్వేగాల ప్రపంచంలో విహరిస్తూ ఉంటుంది. ఆమె చూస్తూ పెరిగిన ఆచారాలు, ఆమె చుట్టు ఉన్న సంస్కృతి, ఆమె మదిలో నిక్షిప్తమైన జ్ఞాపకాలు, ఆమె జీవితంలోని అత్యంత ముఖ్యమైన రోజులలో ఆమె గుర్తింపులో కీలక పాత్ర పోషించే ఆభరణాలు. ప్రపంచంలో అతిపెద్ద బంగారు మరియు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైభవంలో వివాహాభరణాల ప్రాముఖ్యతను ఎప్పటి నుండో అర్థం చేసుకుంటు ఉన్నది. ప్రతి వధువు యొక్క సంప్రదాయాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛత, నిష్ట, నైపుణ్యం కలబోసి, ఎంతో శ్రద్ధగా ఎంపిక చేసిన, ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వివాహాభరణాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్. దేశంలోని అన్ని ప్రాంతల వధువుల యొక్క ప్రత్యేక సంప్రదాయాలను గౌరవించేలా, అత్యంత నైపుణ్యంతో, సాటిలేని ఆభరణాలను తీర్చిదిద్దడంలో, అపూర్వమైన వారసత్వాన్ని సృష్టించింది మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్.ఒక ప్రధాన మైలురాయిని నమోదు చేస్తూ, అత్యంత ప్రతిష్టాత్మకమైన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఆవిష్కరించింది. భారతదేశంలో ఎంతో పెద్దదైన మరియు దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే బ్రైడల్ ప్రాపర్టీల్లో ఇదొకటి. ఈ ఏడాది ఈ ఎడిషన్లో మొత్తం 22 మంది వధువులు మరియు 10 మంది ప్రముఖులు-ఎన్టీఆర్, కార్తి, ఆలియా భట్, కరీనా కపూర్ ఖాన్, అనిల్ కపూర్, శ్రీనిధి శెట్టి, రుక్మిణి మైత్ర, సబ్యసాచి మిశ్రా, ప్రార్థన బెహేరే, మనసి పరేఖ్ పాల్గొనడంతో ఈ ప్రచారం యొక్క స్థాయి, వైవిధ్యం మరియు భావోద్వేగ గాఢత ప్రతిబింబిస్తాయి.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హబ్సిగూడ షోరూం ప్రతిష్టాత్మకమైన అఫ్ ఇండియా షో ను అద్భుతమైన బంగారం, రత్నాలు వజ్రాభరణాల ప్రత్యేకమైన కలెక్షన్లతో డిసెంబర్ 21, 2025 నుండి జనవరి 18, 2026 వరకు నిర్వహిస్తుంది.ఈ ప్రదర్శన సందర్భంగా, కస్టమర్ల కోసం ప్రేత్యేక ఆఫర్లను ప్రకటించించారు: అన్ని బంగారం, అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు చార్జీల పై 30% వరకు మరియు వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు ఆఫర్లు జనవరి 18, 2026 వరకు చెల్లుబాటు అవుతుంది.
బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రాధాన్యతను గురించి అడిగినప్పుడు, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ ఇలా అన్నారు "ప్రతి ఏడాది 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' మన దేశంలోని వధువులకు ఒక నివాళిగా భావిస్తాము, ఈ 15వ ఎడిషన్ మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది. వధువులు తమ సంప్రదాయాలను గౌరవిస్తూనే, వాటికి తమ స్వీయ వ్యక్తీకరణలను ఎలా జోడిస్తారో ఇప్పుడు బలంగా చెప్పాము. ఆ సంప్రదాయాల లోతును, ఆమెను నిర్వచించే జ్ఞాపకాలను, ఆచారాలను, బంధాలను సంబరంగా ప్రదర్శిస్తుంది. పారదర్శకత, నాణ్యత హామీ పట్ల మలబార్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది, ప్రత్యేకమైన మరియు నమ్మకమైన ఆభరణాలను ఎంచుకోవడంలో ప్రతి కుటుంబం విశ్వాసంతో ఉండాలని మేము కోరుకుంటున్నాం.

# ఘనంగా ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఉపాధ్యక్షులు ప్యాట మురళీకృష్ణ జన్మదిన వేడుకలు



**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక, రామంతపూర్, హబ్సిగూడ ఉపాధ్యక్షుడు ప్యాట మురళి కృష్ణ 57 వ జన్మదినం సందర్భంగా ఆదివారం రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మురళి కృష్ణ కాంగ్రెస్ లో ఉన్నతమైన పదవులు వరించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కుల దేవత అయిన పెద్దమ్మ తల్లి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్, అడ్వైజర్ జి. సురేష్, బి స్వామి, ఉపాధ్యక్షుడు కే చంద్రకాంత్, డి రాజు పాల్ జనరల్ సెక్రటరీ కే లింగం, సెక్రెటరీ జి ప్రవీణ్, ట్రెజరర్ కే మనోజ్ కుమార్, మీడియా సెల్ కే దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ దివ్య జ్యోతి హై స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం





**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** వెంకట్ రెడ్డి నగర్ లోని దివ్య జ్యోతి హై స్కూల్ లో ఉచిత హెల్త్ క్యాంప్ ని మధురానగర్ శ్రద్ధ క్లినిక్ డాక్టర్ రుత్విక్, డాక్టర్ పావని గైనకాలజిస్ట్ లు క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మంది వరకు ఉచిత షుగర్ బీపీ టెస్ట్ లు స్త్రీలకు సంబంధించినటువంటి సమస్యలను, జనరల్ ఫిజీషియన్ మానసిక రోగుల యొక్క హెల్త్ గురించి తెలుసుకొని వారికి అవసరమైన సూచనలు, ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు వేములకొండ వెంకన్న గౌడ్, గడ్డం సాయికిరణ్ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి పర్యవేక్షించారు. వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, పటేల్ నగర్, కామాక్షి పురం వాసవి నగర్ చుట్టుపక్కల కాలనీవాసులు పాల్గొన్నారు.

# వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు మార్గదర్శకాలు జారీ

**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లను సులభతరం చేసిన సంగతి తెలిసిందే. నామమాత్రమైన స్టాంప్ డ్యూటీతో వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రస్తుతం అవకాశం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలోనే వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. తండ్రి, తాతల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూములను వాటి విభజనకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.
అయితే హక్కుదారులు, వారసులను నిర్ధారించడం కోసం ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసినట్లు వివరిస్తున్నారు. ఇందుకోసం రిజిస్ట్రేషన్ సమయంలో కుటుంబసభ్యుల సర్టిఫికేట్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. అలాగే తండ్రి, తాతలకు సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు, పూర్వ యజమానుల మరణ ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ఇక రీసర్వే, భూ హక్కుల పుస్తకాలు ఉన్న ప్రాంతాల్లో ఎల్‌పీఎం నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.
ఇక స్టాంప్ డ్యూటీ విషయానికి వస్తే భూమి మార్కెట్ విలువ 10 లక్షల రూపాయల లోపు అయితే రూ.100, పది లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉంటే రూ.1000ల నామమాత్రపు రుసుం చెల్లించాలి. వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే సమయంలో అన్ని పత్రాలను సరిచూసుకుని రావాలని అధికారులు సూచిస్తున్నారు. సందేహాల నివృత్తి కోసం సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.
చుక్కల భూములపై అధికారుల దృష్టి
మరోవైపు నిషేధిత భూముల పెండింగ్ సమస్యలపై అధికారులు దృష్టి సారించారు. అనంతపురం జిల్లా విషయానికి వస్తే గడిచిన రెండు నెలలుగా 22ఏ నిషేధిత భూములకు చెందిన పెండింగ్ దస్త్రాలను పరిష్కారించడంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకూ మూడు విడతల్లో వేయికి పైగా ఫైళ్లను పరిష్కరించారు. తాజాగా అనంతపురం జిల్లా అధికారులు చుక్కల భూముల దస్త్రాలను పరిష్కరించడంపై ఫోకస్ పెట్టారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి పెండింగ్ దస్త్రాలు 5822 ఉన్నట్లు తెలుస్తోంది. వీటిపై అధికారులు ప్రస్తుతం దృష్టి సారించారు. అలాగే వెబ్ ల్యాండ్‌లోని తప్పులపైనా దృష్టి సారించారు. మొత్తంగా రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ మూడు సమస్యలపైనా అనంతపురం జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

# పిల్లల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి

**నమస్తే హైదరాబాద్)** కర్నూలు జిల్లాలో 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు నగరంలోని ఏ క్యాంప్ పాఠశాలలో పల్స్ పోలియో కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. జిల్లాలో 3.52 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 1630 బూత్‌లు ఏర్పాటు చేశారు.

## లూర్ధుమాత చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

–ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్ , డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):**రామంతాపూర్ చర్చి కాలనీలోని లూర్ధుమాత చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు కేక్ కట్ చేసి లుకాస్ ఆధ్వర్యం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి బట్టలు పంపిణీ చేశారు.ఫాదర్ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జానీ,సుధాకర్,సతీష్,వినోద్,డేవిడ్ ,ప్రవీణ్ కుమార్,భాస్కర్,రత్నారెడ్డి,లుద్ది రెడ్డి,వినయ్,కిరణ్,రాజు,చోటు,చిన్నారావు ,రాయన్న ,చర్చి ఫాదర్స్ ఫాదర్ ఆనంద్,సందీప్ ఫాదర్ , ప్రవీణ్ ప్రాంచి ఫాదర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు చిన్న చుక్కలతో ఆరోగ్య భవిత..

## పల్స్ పోలియో కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



**నమస్తే హైదరాబాద్):** రెండు చిన్న పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవితకు బాటలు వేస్తాయని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనందకర ఆంధ్రా లక్ష్యాల సాదనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం నగరంలోని చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద పోలియో బూత్‌ను సందర్శించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. రోటరీ నగర్, హెచ్ బీ కాలనీ తదితర ప్రాంతాల్లో కూడా పర్యటించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి సమష్టి కృషి జరుగుతోందని.. పోలియోను అంతమొందించినప్పటికీ అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించాలని తెలిపారు. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా కూడా మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.

వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతోందన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతోపాటు డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఐవో డా.శరత్‌బాబు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి కూడా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపు పట్ల కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** దేశ ప్రజల హక్కైన జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించే అప్రజాస్వామిక నిర్ణయం ను తీవ్రంగా ఖండిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ గౌడ్ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎంఆర్ ఓ కార్యాలయం పక్కన మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు తొలగించడం అంటే దేశ మనసులోంచి గాంధీ సిద్ధాంతాలను చెరపాలన్న ప్రయత్నమేనని, అంతేకాక, కోట్లాది కార్మికులకు ఆర్థిక భరోసానిచ్చే ఈ పథకాన్ని బలహీనపరిచే కుట్ర ఇది అని పేర్కొన్నారు. పేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని నిధుల కోతలతో తూట్లు పొడుస్తూ, చివరకు గాంధీ పేరుని తొలగించడం బీజేపీ ప్రభుత్వ అసలు స్వరూపమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి మేము నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ,మాజీ ఏమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కోలన్ హనుమంత్ రెడ్డి ,నర్స రెడ్డి బూపతి రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అంజి రెడ్డి ,సీత రామ్ రెడ్డి, పత్తి కుమార్ ,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కపర సాయి గౌడ్, ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరికె సుధాకర్, అజిత్, పెద్ది శీను, నెమలి అనిల్, ఎస్వి కిట్టు, శ్రీకాంత్ రెడ్డి, లింగం,పాకాల రాజు, అల్లూరయ్య,నరసింహ, సింగం కిరణ్, రాములు, గోపాల్ యాదవ్, హరిలాల్, మహేష్ యాదవ్, జావేద్, శ్రీకాంత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కిషోర్, మల్లికార్జున్, రాజేష్, ప్రశాంత్ గౌడ్, సచిన్, షాగా శ్రీధర్, అశోక్, శంకర్, గౌతం,కిరణ్,ఫిరోజ్, బాలరాజు, ప్రభు, హరీష్, మతాల బాలరాజు, కే రాజేష్, శ్రీనివాస్, ఆనంద్, రఘు, సాయి కిరణ్,సీనియర్ నాయకులు, వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.


# బ్యాట్మెంటన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ లో షటిల్ స్పేస్ బ్యాడ్మెంటేషన్ అకాడమీ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ ఆధ్వర్యంలో ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బ్యాట్మెంటేషన్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగినది. యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింగ్ రావు, గుడి మధుసూదన్ రెడ్డి, పిట్టల నరేష్, ఈరేల్లి రవీందర్ రెడ్డి, కొంపెల్లి రవీందర్, సత్యరాజ్ గౌడ్, తిరుమలేష్, కొంపల్లి రాజు, రాజు, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆటో యూనియన్ సభ్యులకు సహాయ వితరణ





**ఉప్పల్, డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేసిన ఆటో యూనియన్ సభ్యులకు భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించనున్న పూజా కార్యక్రమానికి అవసరమైన సహాయ వితరణను చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఆటో యూనియన్ చేసిన సేవలు ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడ చిలుకనగర్ డివిజన్ ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# వైఎస్ జగన్ బర్త్ డే.. శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్, వైఎస్ షర్మిల

**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు నేడు. నేడు, డిసెంబర్ 21, ఆదివారం నాడు జగన్ తన 53వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. జగన్ బర్త్‌డే సందర్భంగా వైసీపీ నేతలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నారు. పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఏపీసీసీ చీఫ్, జగన్ సోదరి వైఎస్ షర్మిల ఎక్స్ (%శ%) వేదికగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ మేరకు పవన్ తన ఎక్స్ ఖాతాలో.. 'వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను' అని రాసుకొచ్చారు.అలానే ఏపీసీసీ చీఫ్, జగన్ సోదరి వైఎస్ షర్మిల కూడా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. '%జూ% అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ షర్మిల తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ రెండు పోస్టులు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. షర్మిలకు, జగన్‌కు మధ్య గత కొన్నాళ్లుగా మాటలు లేవు. ఇదిలా ఉంటే జగన్ బర్త్ డే సందర్భంగా.. రాజమండ్రి వైసీపీ నేతలు నగరంలో.. మాజీ సీఎం భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఘనంగా సేమి క్రిస్మస్ వేడుకలు..

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన పోస్టర్ ఎలీషా..

ప్రేమ-శాంతి-దయ లతో ప్రతి ఒక్కరు ఉండాలని ఆకాంక్షించిన ఏసీపీ దుర్గారావు

సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సస్ అయిన సేమి క్రిస్మస్..







**నమస్తే హైదరాబాద్ :** :ఏసు ప్రభు మత బోధకుడు కాదు లోక రక్షకుడని గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరి ఎలీషా తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో సెమీ క్రిస్మస్ వేడుకను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఎలీషా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అది ప్రభు ఏసు క్రీస్తు జన్మించిన గొప్ప దేవుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి కలిగి ఉ ండాలని సూచించారు. ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ దేవుడు తప్పకుండా ఉన్నాడని తెలిపారు. అన్నీ మత గ్రంధాలు సత్యం, ధర్మం గురించి చెబుతాయని పేర్కొన్నారు. భక్తి ఆచరణగా ఉండాలని చెప్పారు. ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు పాటిస్తూ పోలీసు సిబ్బంది తమ విధుల్లో పాటించాలని సూచించారు. పాప రక్షణ కోసం ఏసుక్రీస్తు పుట్టాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు విజయలక్ష్మి, సత్యవతి, బి. రాజు, పురుషోత్తం, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్‌చోర్‌పై బహిరంగ చర్చకు రావాలి

**నమస్తే హైదరాబాద్ :** తిరుపతి(ఉపా?ధ్యాయనగర్), డిసెంబరు 21 కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో వైసీపీ నేతలే ఓటు చోరులని, ఈ విషయంలో దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. ఆదివారం తిరుపతిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతోపాటు టీడీపీ, జనసేన జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధాని మోదీని ఓట్ చోర్ అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ, సోనియా, ఇప్పటి రాహుల్ గాంధీ వరకు ఓట్ చోరీ రాజకీయాలే చేశారని, చేస్తున్నారని విమర్శించారు. విదేశీయులను తీసుకువచ్చి ఓటర్లుగా చేర్చి గెలుస్తూ వచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ ఓట్ చోర్ రాజకీయాలు చేసిందన్నారు. జిల్లాలో 40 వేలమంది దొంగ ఓటర్లను చేర్పించి గత ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపఖ్యాతిపాలు చేస్తున్నాయన్నారు. వలసదారులు దేశంలో ప్రధాని, ముఖ్యమంత్రుల ఎన్నికను ప్రభావితం స్థాయిలో ఉన్నారన్నారు. సోనియా దేశ పౌరసత్వం లేకుండానే ఓట్ వేయలేదా అని నిలదీశారు. నరసింహయాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా రాజకీయాలు చేసిందని, తీరు మార్చుకోకపోతే రాష్ట్రంలో వైసీపీకి పట్టినగతే పడుతుందన్నారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్ మీద పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఓటమిని జీర్ణించుకోలేక ఓట్ చోరీ అంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మ?ధుసూదన్, ప్యానలిస్ట్ గాలి పుష్పలత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేషబాబు, ఉపాధ్యక్షులు అనూషా రామకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# ఏఎస్ఐ కుమారుడి గ్యాంగ్ అరాచకం.. 22 కార్లు దొంగిలించిన ముఠా



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన ఏఎస్ఐ కుమారుడు వెంకట నాయుడు, అతడి గ్యాంగ్ కార్ల చోరీ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ గ్యాంగ్ మీద మరో కేసు నమోదైంది. వీరు ఫైనాన్స్ కంపెనీలో కారు లోన్ తీసుకుని, ఈఎంఐలు చెల్లించకుండా తప్పించుకు తిరగడమే కాక, కార్లను అమ్మారని తెలిసింది. వీరి మీద నర్సరావుపేట చోళ మండలం ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు చేయడంతో ఈ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది.

నర్సరావుపేట చోళ మండలం ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ భరత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కొత్త కేసు నమోదైంది. ఆయన ఫిర్యాదు ప్రకారం, ఫైనాన్స్ కంపెనీలో లోన్ తీసుకున్న ముగ్గురు వ్యక్తులు, ఆ కార్ల కిస్తీలు చెల్లించకుండా వాటిని అమ్మేశారు. అంతేకాకుండా, ఫైనాన్స్ ఉన్న కార్లను కొనుగోలు చేసిన వ్యక్తులు వాటికి నకిలీ నంబర్లు వేసి అమ్మినట్లు భరత్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నర్సరావుపేట వన్ టౌన్ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఏఎస్ఐ కుమారుడు వెంకట నాయుడు గ్యాంగ్‌కు కార్లు అందిస్తున్న అంజీ, భానులు కూడా ఉన్నారని తెలిపారు.

ఆర్టీఓ అధికారులు పరిశీలినలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. వెంకట నాయుడు గ్యాంగ్ అమ్మిన కొన్ని కార్లకు నకిలీ నంబర్లు వేయడం మాత్రమే కాక.. కొన్నింటికి ఛాసిస్ నంబర్లను కూడా ట్యాంపరింగ్ చేసినట్లు ఆర్టీవో అధికారులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్ఐగా పనిచేస్తున్న ఓ అధికారి కుమారుడే ఈ వెంకట నాయుడు. అతడు నకిలీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అవతారమెత్తి, మరికొందరు వ్యక్తులతో కలిసి ఒక బృందంగా ఏర్పడ్డాడు. వీరంతా... జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను అడ్డగించి, డ్రైవర్లు, క్లీనర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసేవారు.

ఈ క్రమంలో డిసెంబర్ 4వ తేదీన ఈ గ్యాంగ్, చిలకలూరిపేట నేషనల్ హైవేపై నాదెండ్ల మండలం గణపవరం వద్ద ఈ గ్యాంగ్ ఒక భారీ కంటైనర్‌ను ఆపడానికి ప్రయత్నించింది. ఇందుకోసం ఈ గ్యాంగ్, ట్రాక్టర్లతో వెళ్తున్న కంటైనర్‌కు కారు అడ్డంగా పెట్టారు. అయితే, కంటైనర్ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో కంటైనర్ వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న ఒక కారు వస్తుంది.సడెన్‌గా బ్రేక్ వేయడంతో అది కాస్త కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు చనిపోయారు. వీరంతా విజ్ఞాన్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు అని తెలిసింది. విద్యార్థులంతా అయ్యప్ప మాల ధరించి, శబరిమల యాత్రకు వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం అప్పట్లో ఏపీలో తీవ్ర సంచలనం సృష్టించింది. కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా కంటైనర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. అలానే సంఘటన స్థలంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ని కూడా పరిశీలించారు. డ్రైవర్ చెప్పిన ఆధారాలతో నకిలీ బ్రేక్ ఇన్‌స్పెక్టర్ అవతారంలో వాహనాలు ఆపుతున్న వారిని గుర్తించారు. అనంతరం వారిని అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో ఏఎస్ఐ కుమారుడు వెంకట నాయుడు కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది. దీంతో అతడితో పాటు మరికొందరి మీద కేసు నమోదు చేశారు.

# వంట మనుషులతో ఒప్పందాలంటూ.... చంద్రబాబుపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత విలేకర్ల ముందుకు వచ్చిన కేసీఆర్.. తెలంగాణలోని రేవంత్ సర్కారు మీద తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇదే క్రమంలో చంద్రబాబుపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయం నుంచి.. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు పనిచేసినప్పటి సంగతులపైనా కేసీఆర్ విమర్శలు, ఆరోపణలు గుప్పించారు. ఈ క్రమంలోనే 2014-19 మధ్యకాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో కుదిరిన ఎంవోయూలపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంవోయూలకు హైప్ క్రియేట్ చేయడంలో ఆద్యుడు చంద్రబాబు అంటూ విమర్శలు గుప్పించారు.

"బిజినెస్ మీట్లు పెడతారు. ఎంవోయూలు చేసుకోవడం ఏ ప్రభుత్వమైనా చేయాల్సిందే. అయితే హైప్ క్రియేట్ చేసుకోవడం దేనికి. దీనికి ఆద్యుడు చంద్రబాబు. చంద్రబాబు చెప్పిన లెక్కల ప్రకారం ఎంవోయూలు వచ్చినట్లయితే.. ఏపీలో ఈపాటికే 20 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేవి. చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు విశాఖలో పెట్టిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకం పెట్టారంటే.. వంట మనషులు, స్టార్ హొటల్స్‌లో వంట మనుషులు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు. ఆ పెట్టుబడులు అన్నీ ఎక్కడికి పోయాయి. రూ.10 లక్షల కోట్లు, ఆరు లక్షల కోట్లు అన్నారు..కనీసం రూ.10 వేల కోట్ల పెట్టుబడులు కూడా రాలేదు." అంటూ చంద్రబాబుపై కేసీఆర్ ఘాటు విమర్శలు చేశారు. మరోవైపు విశాఖపట్నం వేదికగా ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో సుమారుగా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు వివిధ సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం కూడా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పేరిట నిర్వహించిన సదస్సులో సుమారుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ఎంవోయూలపై అతి ప్రచారం చేస్తున్నాయంటూ కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో చంద్రబాబు హయాంలో జరిగిన సదస్సు ద్వారా ఏపీకి కనీసం రూ.10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు కూడా రాలేదంటూ విమర్శించారు.

# అల్లూరి జిల్లా రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన నారా భువనేశ్వరి

**నమస్తే హైదరాబాద్ :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్పూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉ చిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. "అన్న ఎన్టీఆర్ స్పూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు" అని భువనేశ్వరి అన్నారు. ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. "మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం" అని భువనేశ్వరితెలిపారు.




# అమరావతి రైల్వే లైన్ కోసం 77 ఎకరాల భూమి,,,,భూసేకరణకు నోటిఫికేషన్ జారీ



**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి అన్ని రకాలుగా మద్దతుగా నిలుస్తోంది. కేంద్ర సహకారం నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేశారు. రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాంతంలో రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. ఈ క్రమంలో తాజాగా కేంద్ర రైల్వే శాఖ ఏపీకి శుభవార్త చెప్పింది. అమరావతి మీదుగా వేసే రైల్వే లైన్ కోసం 77 ఎకరాల భూమి సేకరించడానికి ముందుకు వచ్చింది. అమరావతి మీదుగా 56.53 కిలోమీటర్ల బ్రాడ్‌గేజ్ లైన్ నిర్మాణాన్ని ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఎర్రుపాలెం-నంబూరు మధ్య ఈ రైల్వే లైన్‌ని నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇబ్రహీంపట్నం మండలంలో 77.154 ఎకరాల భూమి సేకరణకు రైల్వే శాఖ ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి.. శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిలో భాగంగా రెండు గ్రామాల్లో రైల్వే లైన్‌కు అవసరమైన భూమిని సేకరించనున్నారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం చిలుకూరు గ్రామ పరిధిలో ఉన్న 59 సర్వే నంబర్లలో ఉన్న 26.02 ఎకరాల భూమిని.. అలానే దాములూరు గ్రామ పరిధిలో 22 సర్వే నంబర్లలో ఉన్న 51.134 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. ఈ భూసేకరణపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా సరే.. వారు విజయవాడ ఆర్‌డీఓకు లిఖితపూర్వకంగా తమ వాదనలను తెలపవచ్చని సూచించారు. ఈ భూసేకరణపై ఏవైనా ఆరోపణలు వస్తే.. వాటిపై వాద, ప్రతివాదనలు విన్న తర్వాత.. ఈ అంశంపై అధికారులు తుది నిర్ణయం వెల్లడిస్తారని తెలిపారు. అయితే ఈ రైల్వే లైన్ వల్ల చిలుకూరు, దాములూరు గ్రామాలు మాత్రమే కాక పరిసర ప్రాంతాలకు కూడా కలిసి వస్తుందని.. ఇక్కడ భూముల ధరలు పెరుగుతాయని.. కనెక్టివిటీ పెరిగితే.. ఈ ప్రాంతం ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. భూసేకరణ, పరిహారం వంటి అంశాలు పూర్తయితే.. ఈ ప్రాజెక్టు ఒక కొలిక్కి వస్తుందని అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే ఈ రైల్వే లైన్ పనులు మొదలవుతాయని ఆశిస్తున్నారు.

# సినిమా




## బిగ్?బాస్ విజేతగా కళ్యాణ్ పడాల..

బిగ్‌బాస్ సీజన్ 9.. ఎట్టకేలకు విన్నర్ ఎవరనేది తెలిసిదే. గత వారం రోజులుగా తీవ్ర ఉత్కంఠ నెలకొన్న ఈ సీజన్ 9 విజేతగా నిలిచి కామనర్ గా కప్పు గెలిచాడు కళ్యాణ్. టైటిల్ విన్నర్ గా సామాన్యుడు కప్పు అందుకున్నాడు. వేలాది మందిని దాటుకుని 15 మందిలో ఒకడిగా అగ్నిపరీక్షలోకి అడుగుపెట్టాడు. తన ఆట తీరుతో అడియన్స్ మెప్పు పొంది ఫస్ట్ కామనర్ గా హౌస్ లోకి అడుగుపెట్టాడు. కానీ మొదటి మూడు వారాలు ఆట పక్కన పెట్టి.. జనాలకే విసుగు పుట్టించాడు. కానీ నాలుగో వారం నుంచి వ్యూహం మార్చి ఒక్కసారిగా తన ఆట తీరుతో కట్టిపడేశాడు. రోజు రోజుకీ ఆట తీరు మార్చుకుని తన మాటలతో అడియన్స్ హృదయాలు గెలుచుకున్నాడు. అంతేకాదు..ప్రతి టాస్కులో అదరగొట్టాడు.. తన మాటలతో జెన్యూన్ ప్లేయర్ గా నిలిచి.. మొదటి నుంచి విన్నర్ రేసులో దూసుకుపోతున్న తనూజకే గట్టిపోటీ ఇచ్చాడు.

బిగ్ బాస్ హౌస్ తోపాటు అడియన్స్ మనసు గెలుచుకున్న కళ్యాణ్ విజేతగా నిలిచి ట్రోఫీని అందుకున్నాడు. ఇక కళ్యాణ్ బిగ్ బాస్ విన్నర్ ప్రైజ్ మనీతోపాటు రెమ్యునరేషన్ వివరాలు తెలుసుకుందాం. తెలుగు బిగ్ బాస్ విన్నర్ కు 50 లక్షల ప్రైజ్ మనీ.. అందులో డీమాన్ పవన్ రూ.15 లక్షలు తీసుకుని హౌస్ నుంచి బయటకు వచ్చేసాడు. దీంతో ప్రైజ్ మనీ 35 లక్షలకు తగ్గిపోయింది. అలాగే కళ్యాణ్ వారానికి రూ.2 లక్షల వరకు తీసుకున్నట్లు టాక్. దీంతో మొత్తం 15 వారాలకు గానూ రూ. 30 లక్షల పారితోషికం తీసుకున్నట్లు టాక్. ప్రైజ్ మనీ 35 లక్షలు, రెమ్యునరేషన్ 30 లక్షలు కలిపి 65 లక్షల వరకూ కళ్యాణ్ పడాల అందుకున్నట్లు టాక్. వీటితోపాటు బిగ్ బాస్ టైటిల్ విన్నర్ కు మారుతీ సుజూకీ కారు బహుమతిగా ప్రకటించారు.ఏపీలోని విజయనగరానికి చెందిన కళ్యాణ్ పడాల%ొ% కష్టపడి చదివి ఆర్మీలో ఉద్యోగం సంపాదించాడు. మూడేళ్లు సైనికుడిగా సేవలు అందించాడు. కానీ చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఆసక్తి.. ఇష్టం.. అతడిని బిగ్ బాస్ వైపు అడుగులు వేసేలా చేసింది. వేలాది మందిని దాటుకుని అగ్నిపరీక్షలో అడుగుపెట్టి ఫస్ట్ కామనర్ గా హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పుడు బిగ్ బాస్ విజేతగా నిలిచాడు.








## వెయిట్ లాస్ నుంచి రక్తహీనత వరకు.. అన్ని సమస్యలకూ ఒక్కటే పరిష్కారం

మనం తామర పువ్వును అందానికి చిహ్నంగా చూస్తాం. కానీ ఆ పువ్వు కింద, నీటి అడుగున ఉండే 'తామర వేరు', 'తామర కాడ' లో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఉత్తర భారతదేశంలో దీనిని 'కమల్ కక్డీ' అని పిలుస్తారు. దీనిని కూరగా, చిప్స్‌లా లేదా సూప్‌లలో వాడుతుంటారు. మీరు ఇచ్చిన ఆర్టికల్ ప్రకారం, ఈ అరుదైన కూరగాయ మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.

జీర్ణక్రియకు దివ్యౌషధం

తామర వేరులో పీచు పదార్థం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తమ ఆహారంలో తామర కాడలను చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించి, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

రక్తహీనతకు చెక్

నేటి కాలంలో చాలా మంది మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రక్తహీనత. తామర వేరులో ఐరన్ మరియు కాపర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీనివల్ల బాడీలో ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి.

బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ ఛాయిస్

మీరు డైటింగ్‌లో ఉన్నారా? అయితే తామర వేరు మీ మెనూలో ఉండాల్సిందే. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువ. దీనిని తిన్న తర్వాత కడుపు నిండుగా అనిపిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక పర్ఫెక్ట్ వెజిటబుల్.

రక్తపోటు నియంత్రణ

తామర వేరులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం ప్రభావాన్ని తగ్గించి, రక్త నాళాలను రిలాక్స్ చేస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది మరియు గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది.

చర్మం, జుట్టు ఆరోగ్యం

ఇందులో ఉండే విటమిన్-సి చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన గ్లోను ఇస్తుంది. అలాగే జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలంగా మారడానికి సహాయపడుతుంది. తామర వేరు కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు, అదొక గొప్ప ఔషధ గని. మార్కెట్‌లో ఇది మీకు కనిపిస్తే అస్సలు వదలకండి. రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా సొంతం చేసుకోండి!



## రోజూ ఎనర్జీ డ్రింక్స్ తాగుతున్నారా? మీ ప్రాణాలు డేంజర్ జోన్‌లో ఉన్నట్టే

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అలసటను దూరం చేసుకునేందుకు చాలా మంది తక్షణ పరిష్కారంగా ఎనర్జీ డ్రింక్స్ పై ఆధారపడుతున్నారు. ఆఫీస్ పనిలో ఉన్నా, జిమ్‌లో కష్టపడుతున్నా, రాత్రంతా చదవాలన్నా ఒక టిన్ ఎనర్జీ డ్రింక్ తాగితే చాలు.. కొండంత శక్తి వస్తుందని నమ్ముతారు. కానీ, ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎంతటి చేటు చేస్తుందో ఎప్పుడైనా ఆలోచించారా? ఎనర్జీ డ్రింక్స్‌లో ఏముంటుంది? రోజూ ఎనర్జీ డ్రింక్స్ తాగడం వల్ల శరీరంలో జరిగే మార్పులేంటో ఇప్పుడు చూద్దాం..

చాలా మంది వీటిని కేవలం పండ్ల రసాలు లేదా సాఫ్ట్ డ్రింక్స్ లాగే భావిస్తారు. కానీ వీటిలో ప్రధానంగా రెండు అంశాలు ఉంటాయి. అధిక మొత్తంలో కెఫీన్ అంటే సాధారణ కాఫీ కంటే వీటిలో కెఫీన్ పరిమాణం చాలా ఎక్కువ. అంతేకాదు, వీటివల్ల ఒకేసారి అధిక మొత్తంలో చక్కెర శరీరంలోకి వెళ్తుంది. వీటితో పాటు టౌరిన్, గ్వారానా వంటి ఉత్ప్రేరకాలు కూడా ఉంటాయి. ఇవి గుండెపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

రోజూ తాగితే అనర్థమే..

ఎనర్జీ డ్రింక్స్ తాగగానే రక్తపోటు ఒక్కసారిగా పెరుగుతుంది. రోజూ తాగడం వల్ల గుండె కొట్టుకునే వేగం అసాధారణంగా పెరిగి, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉ ందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వీటిలోని అధిక కెఫీన్ మీ నిద్రను దూరం చేస్తుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి చిరాకు, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీలపై భారం పడుతుంది. ఇది దీర్ఘకాలంలో కిడ్నీ ఫెయిల్యూర్లకు దారితీయవచ్చు.

ఎనర్జీ డ్రింక్స్ వల్ల శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి, ఎముకలు బలహీనపడే అవకాశం ఉంది.

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎనర్జీ డ్రింక్స్‌ను రోజువారీ అలవాటుగా మార్చుకోకూడదు. ఏదో ఒక సందర్భంలో తాగితే పర్వాలేదు కానీ, రోజూ తాగడం వల్ల శరీరానికి శక్తి అందడం పక్కన పెడితే, అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. తక్షణ శక్తి కోసం వీటికి బదులుగా.. మంచినీరు ఎక్కువగా తాగడం, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తీసుకోవడం, తగినంత నిద్రపోవడం వంటివి మేలని సూచిస్తున్నారు. చిన్నపాటి అలసటను దూరం చేసుకునేందుకు ఎనర్జీ డ్రింక్స్‌ను ఆశ్రయించి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. శక్తి అనేది సహజమైన ఆహారం మరియు విశ్రాంతి ద్వారా రావాలి తప్ప.. కెమికల్ డ్రింక్స్ ద్వారా కాదు. ఈ విషయంలో యువత మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## జెమియా హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్.. తొలి టీ20లో భారత్ ఘన విజయం..

విశాఖపట్నం వేదికగా శ్రీలంక మహిళలతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఘనవిజయం సాధించింది. బౌలర్ల అద్భుత ప్రదర్శన, ఆపై బ్యాటర్ల నిలకడైన ఆటతీరుతో భారత్ 8 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది. ఈ విజయం ద్వారా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

బౌలర్ల విజృంభణ: శ్రీలంక అల్ప స్కోరు..

టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నిర్ణయాన్ని బౌలర్లు సమర్థించారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంక కెప్టెన్ చమారి ఆటపట్టు (15)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు తొలి వికెట్ అందించింది. మరో ఓపెనర్ విష్మి గుణరత్నే (39) కాసేపు ప్రతిఘటించినా, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేసి పరుగుల వేగాన్ని కట్టడి చేశారు. మధ్యలో శ్రీ చరణి, దీప్తి శర్మ కూడా వికెట్లు తీసి లంకను కోలుకోనివ్వలేదు. నిర్ణీత 20 ఓవర్లలో శ్రీలంక 6 వికెట్లు కోల్పోయి కేవలం 121 పరుగులు మాత్రమే చేయగలిగింది.

జెమీమా రోడ్రిగ్స్ సూపర్ ఇన్నింగ్స్..

స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. షెఫాలీ వర్మ (9) త్వరగానే అవుట్ అయినప్పటికీ, స్మృతి మంధాన (25) నిలకడగా ఆడింది. ఈ క్రమంలో మంధాన అంతర్జాతీయ టీ20ల్లో 4000 పరుగుల మైలురాయిని చేరుకుని, ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. మంధాన అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా రోడ్రిగ్స్ చెలరేగిపోయింది. జెమీమా కేవలం 34 బంతుల్లోనే అర్థ సెంచరీ (50లి) పూర్తి చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. భారత్ కేవలం 14.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘనవిజయాన్ని అందుకుంది.

రికార్డు: స్మృతి మంధాన టీ20ల్లో 4000 పరుగులు పూర్తి చేసిన రెండో ప్రపంచ బ్యాటర్ (మొదటి స్థానంలో సుజీ బేట్స్) గా నిలిచింది.

అరంగేట్రం: భారత యువ క్రీడాకారిణి వైష్ణవి శర్మ ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసింది.

తదుపరి మ్యాచ్ కూడా విశాఖపట్నం వేదికగా జరగనుంది. భారత్ తన విజయపరంపరను ఇలాగే కొనసాగించాలని ఆశిద్దాం!



## ఇట్లైతే పరువు పోయినట్టే?

రాబోయే రెండు కీలకమైన ప్రపంచకప్‌ల నేపథ్యంలో భారత జట్ల కెప్టెన్ల ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ (సీనియర్ %ు%20 జట్టు కెప్టెన్), ఆయుష్ మాత్రే (అండర్-19 జట్టు కెప్టెన్) ఇద్దరూ వరుస వైఫల్యాలతో సతమతమవుతుండటం టీమ్ ఇండియాకు పెద్ద తలనొప్పిగా మారింది.

ప్రపంచకప్‌ల ముంగిట ఆందోళన: 2026 ప్రారంభంలో జనవరిలో అండర్-19 ప్రపంచకప్, ఫిబ్రవరిలో పురుషుల టీ20 ప్రపంచకప్ జరగనున్నాయి. ఈ రెండు మెగా టోర్నీల్లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ, కెప్టెన్ల పేలవ ప్రదర్శన జట్టును కలవరపెడుతోంది.

ఆయుష్ మాత్రే వైఫల్యం: ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 348 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కెప్టెన్ ఆయుష్ కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. కేవలం ఫైనల్‌లోనే కాదు, ఈ టోర్నీ మొత్తంలో అతను 13 సగటుతో కేవలం 65 పరుగులు మాత్రమే చేశాడు. అండర్-19 కెరీర్‌లో ఇప్పటివరకు ఆడిన 14 వన్డేల్లో ఒక్క అర్ధశతకం కూడా చేయలేకపోవడం అతని ఫామ్‌పై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

సూర్యకుమార్ యాదవ్ గడ్డు కాలం: సీనియర్ టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా గత కొంతకాలంగా పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. 2024 ప్రపంచకప్ తర్వాత కెప్టెన్సీ చేపట్టిన సూర్య, 2025లో ఇప్పటివరకు ఆడిన 21 టీ20ల్లో కేవలం 218 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క ఫిఫ్టీ కూడా లేదు. ఇటీవల దక్షిణాఫ్రికా సిరీస్‌లోనూ 4 ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 34 పరుగులే చేశాడు.

ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నమెంట్‌లకు వెళ్లేముందు కెప్టెన్లు ముందుండి జట్టును నడిపించాలి. కానీ, ప్రస్తుతం ఇద్దరు కెప్టెన్ల బ్యాట్లు మూగబోవడం భారత క్రికెట్ అభిమానులను, మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. టోర్నీలు ప్రారంభమయ్యేలోపు వీరు తిరిగి ఫామ్‌లోకి రావడం అత్యవసరం.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..